తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
01 జులై 2024
పేజీలు : 08
Follow :


హెూంశాఖ సహాయ మంత్రిని కలిసిన

## యువ నేత నరేన్ దేశ్ పాండే



**సంగారెడ్డి జూన్ 30 (జనంసాక్షి)**

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు నరేన్ దేశ్ పాండే హైదరాబాదులోని బండి సంజయ్ కుమార్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నరేన్ దేశ్ పాండే మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా రంజక పాలనను చూసి యువత భాజపా పార్టీకి ఆకర్షితులౌతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా బిజెపిని బలోపేతం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు.



## ఉద్యోగులకు విరమణ తప్పదు

### మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి, జూన్30 (జనంసాక్షి):**

ఉద్యోగులందరికీ విరమణ తప్పదని, కాని వారు విధుల నిర్వహణలో చూపిన ప్రతిభా పాటవాలు నిరంతరం గుర్తుంటాయని మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ అన్నారు. స్థానిక తెలుగువాడ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన అనురాధ, కుమారస్వామి దంపతులకు ఆదివారం సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ..ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనురాధ గారు వృత్తిలో ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని, ప్రధానోపాధ్యాయురాలుగా ఉండి కూడా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు సబ్జెక్టులు బోధన చేసేవారని కొనియాడారు, శేష జీవితంలో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయ నాయకులు శ్రీనివాసరావు, వరప్రసాదరావు, ప్రసాద్, మహానంది, నాగన్న, చంద్రశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ బి.బాలస్వామి

**మెదక్ బ్యూరో జూన్ 30 (జనం సాక్షి)**

మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (జులై 01 నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ బి.బాలస్వామి తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా



జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలన్నారు.



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం బండ్లగేరికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పాల సతీష్ తండ్రి పెద్దంగారి నర్సింహులు మృతి చెందిన విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ఆదివారం మృతుని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, నర్సింహులు ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.
మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

## 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి



### పిఏసిఎస్ డైరెక్టర్ వై చెన్నప్ప

**మక్తల్ జూన్ 30 (జనంసాక్షి)**

10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని పిఏసిఎస్ డైరెక్టర్ వై చెన్నప్ప అన్నారు. పిఏసిఎస్ అధ్యక్షులు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఊట్కూర్ మండల కేంద్రంలో సొసైటీ ఆవరణలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతున్న సాగులో ఉన్న భూములు అన్నిటికీ పది ఎకరాల వరకు రైతు భరోసా ఎకరానికి 15000 రూపాయలు తక్షణమే విడుదల చేయాలని అన్నారు. కౌలు రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే సకాలంలో ఎరువులు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా బ్యాంకు రుణాలు అందే విధంగా తగు చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. ఖరీఫ్ పంటకి రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే రైతు భరోసా వెంటనే రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షునిగా వంగపల్లి శ్రీనివాస్

**చేర్యాల జూన్ 30 (జనంసాక్షి) :**

చేర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా వంగపల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారం వైశ్య భవన్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో అధ్యక్షునిగా వంగపల్లి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.





గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడతు ఇటీవల శస్త్రచికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నేత జీఎల్ గౌడ్‌ను ఆదివారం మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు.
మహబూబ్ నగర్ న్యూరో (జనం సాక్షి)



# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఆవు మృతి

**కౌడిపల్లి జూన్ 30 (జనం సాక్షి)**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది, అల్మాయిపేట్ రాములు అనే రైతుకు సంబంధించిన ఆవు మేతకు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో గ్రామంలో ఉన్న కరెంటు స్తంభం వద్దకు రాగానే కిందున్న ఎర్తింగ్ వైర్ ఆవు కాలికి తగిలి రైతు రాములు కళ్ళముందే గిలగిలా కొట్టుకొని చనిపోయింది. ఆవు తన కళ్ళముందే చనిపోవడంతో రైతు రాములు బోరున విలపోయాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం కరెంటు స్తంభానికి ఫేస్ నూటల్ వైర్లలో ఒకదానికి కర్రను కట్టి వేరడదీయడంతో అది కాస్త గాలికి పేస్ నూటల్ తగలడంతో అటువైపుగా వస్తున్న ఆవు కాలుకి కింద ఉన్న అర్థింగ్ వైర్ తగిలి ఆవు అక్కడికక్కడే చనిపోయిందని గ్రామస్తులు తెలిపారు. ఇది పూర్తిగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమేనని, ఆవుకి ఏం జరిగిందో అర్థం కాక గ్రామస్తులు కూడా అటువైపు వెళ్లేందుకు కాసేపు భయపడ్డారు, ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు మరొకసారి పునరావృతం కాకుండా చూడాలని తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ ఖోఖో దినోత్సవం

**మక్తల్ జూన్ 30 (జనంసాక్షి)**

అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో మినీ స్టేడియం గ్రౌండ్ నుండి బాలబాలికలు జాతీయ జెండాలను చేతబూని పురవీధుల గుండా ఖో ఖో క్రీడను ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా డివైస్ ఓ వెంకటేష్ శెట్టి ప్రారంభించారు. అనంతరం స్టేడియం గ్రౌండ్ లో జరిగిన సమావేశంలో జాతీయ స్థాయిలో ఖో ఖో క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రాలు పొందిన 26 మంది క్రీడాకారులను, క్రీడాకారిణులను శాలువా, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. సన్మాన




గ్రహీతలు మాట్లాడుతూ మక్తల్‌లో ఆటలు అంటే గోపాలం మక్తల్‌లో గోపాలం అంటే ఆటలు ఆయన జీవితాంతం క్రీడల కొరకు చాలా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి. గోపాలం, మహబూబ్‌నగర్ నిర్వాణ కార్యదర్శి పిడి బాలరాజయ్య, ఎన్ఐఎస్ ఖో ఖో కోచ్ పీడీ, బి. రూప, పిఈటిలు అమ్రేష్, దామోదర్, రమేష్, 100 మంది క్రీడాకారులు, బాలబాలికలు పాల్గొన్నారు.

# అసైన్మెంట్ భూములు సాగు చేస్తున్న రైతులకు రుణాలు ఇవ్వాలి



**కొల్చారం జూన్ 30 (జనం సాక్షి)**

రైతులు సాగు చేస్తున్న భూములన్నింటికీ రైతు భరోసా ఇవ్వాలని... పట్టా భూములతో సమానంగా అసైన్మెంట్ భూములు సాగు చేస్తున్న రైతులకు రుణాలు ఇవ్వాలని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో ఆదివారం రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ జరిగింది. స్థానిక సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర్ అధ్యక్షతన జరిగిన రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి ముఖ్యఅతిథిగా హాజరు కాగా, సొసైటీ సీఈఓ పార్తిగారి కృష్ణ రైతుల అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరూ రైతులు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు సకాలంలో రైతు భరోసా ఇవ్వాలన్నారు. వ్యవసాయ సీజన్ కంటే ముందే పంట పెట్టుబడి సాయం ఇవ్వడంతో ఎరువులు, విత్తనాలు సకాలంలో కొనుగోలు చేసేవారని, ఇప్పుడు రైతు భరోసా ఆలస్యం కావడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అలాగే సాగు యోగ్యం కానీ భూములు, వ్యవసాయేతర భూములు, వెంచర్లకు రైతు భరోసా ఇవ్వరాదన్నారు. ఈ అభిప్రాయ సేకరణలో మెదక్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కరెంట్ రాజాగౌడ్, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (జనం సాక్షి)**

సంగారెడ్డి పట్టణంలోని మంజీరా నగర్ లో ధన్వంతరి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సాయి పెట్ మోహన్ సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మామిళ్ల నాగభూషణం పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుం దన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ఈలాంటి కార్యక్రమాలకు దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మాణిక్ ప్రభు నాయి, ఉపాధ్యక్షుడు వీరన్న నాయి, సభ్యులు సత్తన్న నాయి, ఆంజనేయులు నాయి, చీమలదరి శేఖర్, దుర్గేష్, సుభాష్, అంజయ్య, యూత్ అధ్యక్షుడు చరణ్, సత్యం, గోపాల్, యాదగిరి, రమేష్, చంద్రశేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలు పారదర్శకంగా జరగాలి

## డిఈవోను కలసిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

**సంగారెడ్డి జూన్ 30 (జనం సాక్షి):**

ఉపాధ్యాయ పదోన్నతులు బదిలీలు ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆదివారం సంగారెడ్డిలోని కార్యలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా చూడాలని బదిలీలు పదోన్నతులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సుభాన్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు.



# నేడు పిఏసిఎస్ వద్ద రైతుల మహాసభ

శివ్వంపేట జూన్ 30 (జనంసాక్షి):

జులై 1న మండల కేంద్రమైన శివంపేట గ్రామ శివారులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద పాలకవర్గ సభ్యులకు, అదేవిధంగా మండల రైతులకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న రైతు భరోసా పథకాన్ని అమలు చేసే విషయంలో రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ప్రత్యేక మహాజన సభ నిర్వహించడం జరుగుతుందని శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల మహాసభకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లా సహకార అధికారి ఆదేశాలతోనే ఈ రైతు మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ రైతు మహాసభకు మండలంలోని రైతులందరూ రైతు సంఘాల నాయకులు, సొసైటీ డైరెక్టర్లు అందరూ తప్పకుండా హాజరు కావాలని వెంకట్రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ సభ సోమవారం ఉదయం 10 గంటలకు శివంపేట ప్రత్యేక మహాసభ (స్పెషల్ జనరల్ బాడీ మీటింగ్) జరుపబడుతోం దన్నారు. రైతులందరూ సకాలంలో విచ్చేసి రైతు భరోసాపై వారి అభిప్రాయాలు తెలియజేసీ ప్రభుత్వానికి సందేశం పంపించాలన్నారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సొసైటీ సీఈవో మధుయాదవ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

**పుల్కల్ జూన్ 30(జనంసాక్షి)**

మండలంలోని ముదిమాణిక్యం-బస్వాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని పీఠాధిపతులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆదివారం నాడు అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బసవలింగ అవధూత మల్లన్న గుట్ట స్వామి. సర్వేశ్వర శివయోగి అంబిక దుద్యాల స్వామి. బుద్ధవ మహారాజ్ అంతరం స్వామి వారు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భావితరాలకు మహనీయుల చరిత్రను



తెలియజేయాలన్న సమన్వత లక్ష్యంతో యువత ముందుకు సాగాలని తెలిపారు. శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బసవలింగ అవధూత మల్లన్న గుట్ట స్వామీజీ ఝరాసంగం, బుద్ధవ మహారాజ్ అంతారం స్వామీజీ మునిపల్లి, సర్వేశ్వర శివయోగి అంబిక దుద్యాల స్వామీజీ వట్టిపల్లి, మంజుశ్రీ జయపాల్ రెడ్డి జెడ్పి చైర్ పర్సన్ సంగారెడ్డి, చైతన్య విజయభాస్కర్ రెడ్డి ఎంపీపీ పుల్కల్, స్టేట్ విహెచ్‌పి సహ ప్రముఖ్ సుభాష్ చెందర్, విశ్వహిందూ అల్ ఇండియా మఠ ప్రముఖ్ ముసాపేట రామరాజు, యువజన సంఘాలు, యువకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థి ప్రతిభ



## పోస్టర్ మేకింగ్ భూముల పునరుద్ధరణ అంశాలకు అవార్డు

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 30(జనంసాక్షి)**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి సైన్స్ కేంద్రంలో నిర్వహించిన పలు అంశాల పోటీలలో సదాశివ పేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగాపాఠశాల కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు మాట్లాడుతూ..సైన్స్ కేంద్రంలో జరిగిన పలు అంశాలపై పోటీలు నిర్వహించగా . పోటీల్లో సదాశిపేట పట్టణం నుండి శాంతినికేతన్ విద్యార్థి ఆర్. కార్తీక్ 9వ తరగతి విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. జిల్లా నుండి 140 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనగ అందులో జిల్లా స్థాయిలో 6 మంది విద్యార్థులు ఎంపిక చేయడం జరిగిందన్నారు. పోస్టర్ మేకింగ్ .భూముల పునరుద్ధరణ అంశంపై మూడో స్థానం సాధించడం పాఠశాలకు గర్వకారణం అని పాఠశాల కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు వర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని ఎన్జీసి కోఆర్డినేటర్ మాధవరెడ్డి జిల్లా సైన్స్ మ్యూజియం ఇన్చార్జి సిద్దారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. పోటీల్లో విద్యార్థులను ప్రోత్సహించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే శాంతినికేతన్ లక్ష్యం అని అన్నారు.

# భవసార్ క్షత్రియ సమాజ్ నూతన అధ్యక్షునిగా మహేష్కర్ సుమన్

**జోగిపేట, జూన్30(జనంసాక్షి):**

జోగిపేట మున్సిపల్ పట్టణ భవసార్ క్షత్రియ సమాజ్ సంఘం నూతన అధ్యక్షునిగా పట్టణానికి చెందిన మహేష్కర్ సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం జోగిపేటలో నిర్వహించారు. ఇందులో జోగిపేట పట్టణ భవసార్ క్షత్రియ సమాజ్ నూతన అధ్యక్షునిగా మహేష్కర్ సుమన్ ఎన్నిక కాగా, కోశాధికారులుగా పటాలే వెంకటేశం, చౌల్ కార్ సంతోష్, ఉపాధ్యక్షులుగా పటేలె సుభాష్, గౌరవ



అధ్యక్షులుగా విట్టల్ రావు తాండ్లే, సహాయ కార్యదర్శులుగా శ్రీనివాస్ తాండ్లే, డి. ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా పి. నవీన్, పతంగే అశోక్, నౌలే శంకర్, విజయ్ సాయి ముందాల్ కార్, ఘనోరే నవీన్, వినోద్, బరీడే రాఘవేర్, సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మహేష్కర్ సుమన్ మాట్లాడుతూ భవసార్ క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘానికి రావాల్సిన హక్కుల కోసం పోరాడుతానని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నా సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# సౌత్ గ్లాస్ పరిశ్రమ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**బాలనగర్ వైస్ ఎంపీపీ వెంకటాచారి డిమాండ్**

**బాలనగర్ జూన్ 30 (జనం సాక్షి)**



బూర్గుల పరిధిలోని సౌత్ గ్లాస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో బాధ్యత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని బాలనగర్ వైస్ ఎంపీపీ వెంకటాచారి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన బాలనగరలో జనం సాక్షితో మాట్లాడుతూ సౌత్ గ్లాస్ పరిశ్రమలో రియాక్టర్ పేలి ఐదు మంది కార్మికులు దుర్మరణం పాలైన సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలను, తీవ్ర గాయాల పాలైన కార్మికులను పరిశ్రమ యాజమాన్యం, ప్రభుత్వం ఆదుకోవాలన్నారు . జరిగిన సంఘటన ఎంతో బాధాకరమని కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం జరిగేలా చూడాలన్నారు. పరిశ్రమలో కార్మికుల భద్రత సౌకర్యాలు, తదితర కార్మిక సంక్షేమం విషయాలను పరిశ్రమల యాజమాన్యాలు పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అమాయకులైన వలస కార్మికుల ప్రాణాలకు పరిశ్రమల్లో భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. బాలనగర్ మండల పరిధిలోని పరిశ్రమల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, కార్మికుల భద్రత పాటించని పరిశ్రమలలో సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి కార్మికులకు న్యాయం చేయాలని వెంకటాచారి కోరారు.

# జులై 3న ప్రత్యేక మహాజన సభ

## పిఎసియస్ చైర్మన్ కె.శ్రీకాంత్

**నాగల్గిద్ద జూన్ 30 (జనంసాక్షి)**



రైతుబంధు పథకం అమలుపై రైతు సంఘాల నుండి సలహాలు సూచనల సేకరణ కోసం జూలై 3 వ తేదీ బుధవారం మధ్యాన్నం 3:00 గంటలకు మనూర్ పిఏసిఎస్ చైర్మన్ కే. శ్రీకాంత్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా సహకార అధికారి హాజరుకానున్నారు. ఈ విషయాన్ని పురస్కరించుకొని సమావేశానికి సంఘం డైరెక్టర్లు, ఉమ్మడి మనూరు మండల గ్రామ ప్రజలు, రైతులు, పెద్ద సంఖ్యలో హాజరై రైతుబంధు పథకం అమలుకై వారి సలహాలు విలువైన సూచనలు అందించాలని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈ నెల 2న జిల్లా స్థాయి కిడ్స్ ఈవెంట్స్ ఎంపిక

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

రాష్ట్ర స్థాయి కిడ్స్ ఈ వెంట్స్ పోటీల కోసం ఈ నెల 2న నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపికలు జరుగుతాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. 7న హైద్రాబాద్‌లో గోపీచంద్ అకాడమీలో జరిగే ఎవెంట్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే కిడ్స్ క్రీడాకారులు 8 ఏళ్ల నుంచి 12 ఏళ్ల వయస్సు ఉన్న వారు ఎంపిక పోటీలకు హాజరు కావాలని అన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న నాగేష్ షేట్కార్

**నాగలిగిద్ద జూన్30 (జనం సాక్షి)**

నాగల్గిద్దా మండలం షాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ శరణయ్య స్వామి కుతురి వివాహ వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ పాల్గొని ముందు నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ మారుతీ నాయాక్ , బక్షిరాం, విజయ్ కుమార్ స్వామి కలరు.



# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**పుల్కల్ జూన్ 30 (జనం సాక్షి)**

పుల్కల్ ఉమ్మడి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా శివరత్నం, ఉపాధ్యక్షులుగా అజ్మత్ పాషా, పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, జాయింట్ సెక్రటరీగా మహమ్మద్ సాదక్ అలీ, నరసింహ గౌడ్, కోశాధికారిగా బోయిని శ్రీనివాస్, సలహాదారులుగా లస్కరి ఆంజనేయులు, లక్ష్మీనారాయణ సభ్యులుగా దినేష్ రాథోడ్. దిగంబర్, షాకీర్ పటేల్ బాలయ్య, మున్వర్ అలీ, కృష్ణ కాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా పస్మా పండుగ

**రాయికొడ్ జూన్ 30 (జనం సాక్షి)**

మండల పరిధిలోని జంబిగి కే గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా పస్మా పం డుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా బీరప్ప స్వామి మల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం మహాత్మా బొంగుండేశ్వర వద్ద సహా పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సం ఘం సభ్యులు పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం

**వనపర్తి బ్యూరో జూన్30(జనంసాక్షి)**

ఖిల్లా ఘనపూర్ మండలం మనజీపేట జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1993-94 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో భజ భజంత్రితో ఊరేగింపు తీశారు. వారికి విద్యానందిచిన గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు విశ్వనాథం, రాములు, రఘున్నాథ్, అహ్మద్, పుల్లయ్య గౌడ్, శేఖరయ్య,బి. కృష్ణయ్య, సుధాకర్ రెడ్డి, మన్నెపురెడ్డి, బుచ్చిలింగం, కొండన్న, కొండారెడ్డి, జంగయ్య, డి. కృష్ణయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత జట్టు ప్రపంచ కప్ గెలిచినందుకు సంబరాలు

**మఖ్తల్ జూన్ 30 (జనంసాక్షి)**

భారత్ - దక్షిణాఫ్రికా జట్ల మధ్య నిన్న జరిగిన 20-20 వరల్డ్ కప్ భారత జట్టు గెలిచినందుకు ఊట్కూర్ మండలంలోని బిజ్వార్ లో గ్రామంలో క్రికెట్ అభిమానులు బాణసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా మాట్లాడుతూ 17 సంవత్సరాల తర్వాత ప్రపంచ కప్ అందించిన భారత జట్టుకు అభినందనలు తెలిపారు. 20-20 మ్యాచులకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తనదైన శైలిలో క్రికెట్ ఆడి ప్రపంచ క్రికెట్ అభిమానులకు ఎంతో ఆనందం కల్గించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, తిరుపతి, చిన్న నర్సింహా, సంజీవ, రాజు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**దౌల్తాబాద్ జూన్ 30 (జనం సాక్షి)**

21 సంవత్సరాల తర్వాత బాల్యమిత్రులు ఒకచోట కలుసుకోవడం చెప్పుకోలేని మధుర అనుభవం. దౌలతాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గురువులు మాటాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని విద్యార్థులు ఉన్నతని తెలుపుకుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆది నర్సింలు,నాగిరెడ్డి,బ్రహ్మం,వీర ప్రతాప్ గౌడ్, బాబురావు, లక్ష్మణ్ గౌడ్, మురళీకృష్ణ, యూసుఫ్ షరీఫ్, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, అరుణ, పెంటయ్య, విద్యార్థులు ముత్యం గారి యాదగిరి, నాగరాజు గౌడ్,స్వామి,చిరంజీవి, శ్రావణ్, రాజలింగం గౌడ్,పెంటయ్య, శ్రీనివాసచారి, మహేందర్, గణేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆదుకోవాలి

### గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్

**వనపర్తి ,జూన్30 (జనంసాక్షి):**

ఉపాది పనులు చేస్తూ మృతి చెందిన తెల్లరాళ్ళపల్లి తండాకు చెందిన గిరిజన మహిళా కూలీ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం. బాల్య నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన బాధితురాలి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా బాల్యా నాయక్ మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఎంతోమంది గ్రామాల్లో ఉపాధి లేక గిరిజనులు వలస బాట పడుతున్నారన్నారు. ఉపాధి పనిలో వసతులు కల్పించడం లేదని, ఉపాధి చట్టాలను ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయడం లేదని, దాని ఫలితంగానే చాలామంది కూలీలకు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ఉపాధి హామీలులో మృతి చెందిన నిరుపేద ఉపాధి కూలీ తులసి కుటుంబానికి ప్రభుత్వపరంగా పది లక్షల రూపాయల నగదు ఆర్థిక సాయంతో పాటు ఇంటిని నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్



చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాంతమ్మ, గిరిజన సంఘం జిల్లా నాయకులు బాలు నాయక్, ఏం, బాబు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ బాల్యా నాయక్, మహిళా సంఘం చిట్టెమ్మ, ఆర్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా క్రికెట్ టీంకు అభినందనల వెల్లువ

- **టి20 వరల్డ్ కప్ విజయానికి ముగ్దులైన క్రీడాభిమానులు**
- **140 కోట్ల భారతీయుల మనస్సులు దోచిన టీమీండియా**

**వనపర్తి, జూన్ 30 (జనంసాక్షి):**

సమష్టి పోరాటం, రాటు దేలిన ప్రజ్ఞా పాటవాలకు టీ20 వరల్డ్ కప్ భారత క్రికెట్ జట్టుకు దాసోహమన్నది. దేశాలు, భాషలు, మతాలు వేరైనా టీమిండియా ప్రతిభకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులు మంత్ర ముగ్దులయ్యారు.క్రికెట్ ఆటకు ప్రజలు భక్తులుగా మారిపోయారు. .భారతీయులు ఎందుకు ఇష్ట పడతారో అన్న సందేహాలకు నిన్న రాత్రి జరిగిన టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ సరైన సమాధానమిచ్చింది. అనడంలో అతిశయోక్తి లేదు. 140 మంది భారత ప్రజల అభిమానాన్ని కూడగట్టుకొని భారత క్రికెటర్లు ఐపీసీ టీ20 ప్రపంచ కప్ ను వరుసగా రెండు సార్లు గెలవడంతో వనపర్తి జిల్లా క్రీడాభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. లీగ్ దశ నుంచి ఫైనల్ వరకు ఓటమి లేకుండా విజయాలు సొంతం చేసుకున్న టీమిండియా ఆట తీరు ప్రపంచ క్రికెట్ చరిత్రలో నిలిచిపోనుందని క్రీడా వ్యాఖ్యాతలు విశ్లేషిస్తున్నారు. కాని టీ20 ప్రపంచ్ కప్ ను అందుకున్న వెంటనే రోహిత్ శర్మ విరాట్ కోహ్లీలు ఇంటర్ నేషనల్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటిండాన్ని భారతీయ క్రీడాకారులు జీర్ణించుకోలేక పోతున్నారు.

### రోహిత్ శర్మ అపార అనుభవమే విజయానికి నాంది

**ఎంఎ ,ఖయ్యూం, మిస్టా 11 టీం వ్యవస్థాపకుడు, వనపర్తి**

టీ20 ప్రపంచ కప్ విజయ పరంపరకు ఇండియా జట్టు సారథి రోహిత్ శర్మ అపారమైన అనుభవమే కారణం. 2022 ,2023లో టీమిండియాను ఓడించిన ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా టీములను గడగడలాడించి ఇంటికి పంపించడం మరువలేని జ్ఞాపకాలు. 37 ఏళ్ళవయసులో కూడా 20 ఏళ్ళకుర్రాడిలా సిక్సులు ఫోర్లు తరలించి క్రికెట్ అభిమానులకు మరింత జోష్ పెంచారు.

### రన్స్ మిషన్ విరాట్ కోహ్లీ

**సుధీర్ రెడ్డి డీఎస్ డీఓ వనపర్తి**

భారత క్రికెటర్ విరాట్ కోహ్లీని ప్రపంచ క్రీడాకారులంతా పరుగుల యంత్రంగా పిలుస్తారు. నిన్న జరిగిన టీ20 ప్రపంచ కప్ పోటీలో ఇండియా చేసిన 176 పరుగుల్లో 76 కోహ్లీ జోడించినవి అంటే ఆయనను రన్స్ మిషన్ అనడం సరైన ప్రశంసనే ఆయన కచ్చితంగా ఆడవలసిన మ్యాచ్లో ఆడతాడు అదరగొడతాడు . ప్రత్యర్థి దేశాన్ని గజగజ వణికిస్తాడనే నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు.

# ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని సన్మానించిన సీపీఐ నాయకులు



**చేర్యాల జూన్ 30 (జనంసాక్షి) :**

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలిసారి చేర్యాల పట్టణానికి రావడంతో ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో సీపీఐ నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం గత కొన్ని సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహించామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ అంశాన్ని నీరుగార్చి చేర్యాల ప్రాంత ప్రజలకు తీరని మోసం చేసిందని, కాంగ్రెస్ హయాంలోనైనా చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీ చెప్పినట్లు పేర్కొన్నారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి సీపీఐ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, నంగి కనకయ్య, తదితరులు ఉన్నారు.

## ఎస్‌బీఐ చైర్మెన్ శ్రీనివాసులు శెట్టికి అభినందనలు తెలిపిన నిరంజన్ రెడ్డి

**వనపర్తి, జూన్ 30 (జనంసాక్షి):**



జోగులాంబ గద్వాల్ జిల్లాలోని మానవపాడు మండలంలోని పెద్ద పోతులపాడుకు చెందిన శ్రీనివాసులు శెట్టి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మెన్‌గా నియమితులవడం అభినందనీయమని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ప్రస్తుతం మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న చల్లా శ్రీనివాసులు శెట్టి ఎస్బీఐ చైర్మెన్ కావడం అపూర్వమని అన్నారు. ఎస్బీఐ నూతన చైర్మన్‌గా తెలంగాణకు చెందిన వ్యక్తిని చైర్మన్‌గా ఆర్థిక సేవల సంస్థ బ్యూరో సిఫారస్ చేయడం సంతోషకర పరిణామం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హర్షం ప్రకటించారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశం

**కోహెడ జూన్ 30 (జనంసాక్షి):**

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పేర్యాల దేవేందర్ రావు అధ్యక్షతన రైతు బంధు పథకం అమలు పై అభిప్రాయ సేకరణ, సూచనల కొరకు అత్యవసర మహాజన సభను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు దేవేందర్ రావు సభకు విచ్చేసిన రైతుల అభిప్రాయాలను రాష్ట్రపభుత్వానికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహకార అధికారి డా నాగేశ్వర్ రావు ,మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ ,సీనియర్ ఇన్స్పెక్టర్ యాదగిరి సంఘం ఉపాధ్యక్షులు బండారి బాలరాజు పాలకవర్గ సభ్యులు మ్యాకల సురేందర్ రెడ్డి, నీరటి దేవయ్య, పబ్బతి సుగుణమ్మ- రాజిరెడ్డి,



జెరిపోతుల మనెమ్మ, గుండ తిరుపతి, బానోతు బాలు, కొత్తూరి మనోహర్,బొబ్బల కొండాల్ రెడ్డి, ప్యాక్స్ సెక్రటరి ముంజ మల్లికార్జున్ ప్యాక్స్ సిబ్బంది, రైతులు మాజీ సింగల్ విండో చైర్మన్ దొమ్మాట జగన్ రెడ్డి,ఐలేని రంగారావు,గాజుల వెంకటేశ్వర్లు, గోరిట్యాల వేణు గోపాల్, పేర్యాల చొక్కరావు, కేతిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, చేపూరి వెంకటయ్య, దానబోయిన సాగర్, బండ కుమార్, చుంచు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.